అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 208 | 07-09-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

వార్త 2లో

**ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

- ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సీఎం
- భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు



హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు.



## కమిషన్ల రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

కాళేశ్వరంతో కమిషన్లు లాగారు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

వార్త 2లో



వివరాలు 2లో..

## 35లక్షలకు బాలాపూర్ గణేశ లడ్డూ

తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు.

## పులకించిన భక్తజనం



- శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది.

వార్త 2లో



## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

**జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ**
**ధరలు దిగివచ్చి.. సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**

జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది.



వార్త 2లో

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

**యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత**

యాదగిరిగుట్ట, ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు- అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.

# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

## ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు– మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు– ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు– భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

## కాళేశ్వరంతో కమిషన్లు లాగారు

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

## మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

వనపర్తి,అక్షరకలం ప్రతినిధి

కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు– బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ

## ఏళకలుగా లడ్డూ కోసం యత్నిస్తున్న దశరథ గౌడ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ– సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నాని లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు.

# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

## జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

## ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి

జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ– తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు– బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు– చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు.

# నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

## ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సిఎం

## భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు– సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు– పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

# పులకించిన భక్తజనం

## శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం

## ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ

## మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

హైదరాబాద్,



వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది.



కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, –టె–లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷–లఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు– ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు– చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, –టె–లిఫోన్ భవన్, తెలుగు తల్లి ÷–లఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహగణపతితో పాటు– అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.



# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

## ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

న్యూఢిల్లీ

అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# పాక్‌లో అట్టహాసంగా వినాయక నిమజ్జనాలు

కరాచీ,

ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎవరి శక్తి కొలదీ వారు వినాయక మండపాలను ఏర్పాటు- చేసుకుని పూజించారు. అనంతరం వినాయక నిమజ్జనాలను కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా కొందరు హిందువులు వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అంతేకాదు.. వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారీ వినాయక విగ్రహాన్ని ఓ ఆటోలో పెట్టి నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు ఆ సమయంలో గణపతి బొప్పా మోరియా అంటూ సాంప్రదాయ ధోల్ సంగీతానికి నాట్యం చేశారు. వారిని చూసి రోడ్డు మీద ఉన్న చాలా మంది ముస్లింలు ఆశ్చర్యపోయారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఈ వైరల్ వీడియోను కేవలం మూడు రోజుల్లోనే కోట్ల మంది వీక్షించారు. 14 లక్షల మందికి పైగా ఈ వీడియోను లైక్ చేసి తమ స్పందనలను తెలియజేశారు. అన్ని ధర్మాలకు చోటివ్వడం మానవ ధర్మం అని ఒకరు కామెంట్ చేశారు. పాకిస్థాన్‌లోని వినాయకుడి విగ్రహం ఎలా దొరికింది అంటూ ఒకరు ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో ఇలా చేయాలంటే చాలా ధైర్యం కావాలని మరొకరు కామెంట్ చేశారు.

# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

## కోటి రూపాయల కలశం తస్కరణ

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల రిహార్సల్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

# యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

## ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

## మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

నిజామాబాద్,

యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.



# స్మార్ట్ ఫోన్ల రాకతో లఘుచిత్రాలకు ఆదరణ

## సామాజిక స్పృహతో పాటు వినోదానికి ప్రాధాన్యం

## మంత్రి నిమ్మల రామానాయుడు




పాలకొల్లు,

స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు-, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహరావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సమాజంలో ప్రజలను చైతన్యపరిచి, సామాజిక రుగ్మతలను తొలగించేందుకు లఘు చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలు సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటికి విపరీతమైన ఆదరణ పెరిగింది. చిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి... ఇలా ఎందరో కళాకారులు రాణించారని నిమ్మల రామానాయుడు తెలిపారు.

# టీచర్ల ప్రభావం ఎప్పటికీ మరవలేం

## మన కటుఉంబ వ్యవస్థను కాపాడుకోవాలి

## ఐఐటి రామయ్య శిక్షణ తీరు అమోఘం

## ఉపాధ్యాయ వేడుకల్లో సిఎం చంద్రబాబు ఆసక్తిర వ్యాఖ్యలు

విజయవాడ,

టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఉన్న కుటుంబ విలువలు ప్రపంచంలో ఎక్కడా లేవు. భార్యాభర్తలు పరస్పరం గౌరవించుకోవడం.. పిల్లల కోసం కష్టపడటం ఎక్కడా లేవు. ఈ విలువలు కాపాడుకుంటే చాలు..మన పిల్లలు ఏదైనా సాధిస్తారని అన్నారు. అలాగే పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువులే. భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారు. నేను నిత్య విద్యార్థిని.. ప్రతి రోజు ఏదో ఒకటి నేర్చుకుంటానని అన్నారు. ఐఐటీ- కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారు. పదివేల మంది దరఖాస్తు చేస్తే వందమందికి ఐఐటీ- శిక్షణ ఇచ్చేవారు. వందకు వందమందినీ ఐఐటీకి పంపేవారు.. అదీ ఆయన గొప్పతనం. ముఖ్యమంత్రిగా నేను సిఫారసు చేసినా సీటు- ఇవ్వబోనని చెప్పేవారు. అందుకే చుక్కా రామయ్య అంటే గౌరవం పెరిగింది.. పిలిపించి మాట్లాడా. మీ కోచింగ్ ప్రత్యేకత ఏమిటని అడిగి తెలుసుకున్నా అని సీఎం తెలిపారు. ఇకపోతే సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు. లోకేశ్ చదువు గురించి నా భార్యే చూసేది.. ఆ క్రెడిట్ ఆమెదే. డీఎస్సీ అంటే ఎప్పుడూ జాప్యం చేయను.. సమయానికి భర్తీ చేస్తా. ఒకప్పుడు టీ-చర్ల బదిలీలు జడ్పీ ఛైర్మన్ చేతిలో ఉండేవి. టీచర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ పక్రియ తెచ్చింది నేనే. కొన్ని ఉద్యోగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంపాదిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువుకునేందుకు అండగా ఉన్నాం. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఇస్తున్నామని అన్నారు. నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. రానివ్వను. ఉద్యోగుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత నాది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టీ-చర్లు తమ సిలబస్‌ను కూడా రీరైట్ చేసుకోవాలి. పిల్లలకు ఎలాంటి సిలబస్ అవసరమో రివైజ్ చేసుకోవాలి. టెక్నాలజీ విషయంలో నేటితరం పిల్లలు చాలా ఫాస్ట్‌గా ఉన్నారు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా కరిక్యులమ్ ఉండాలి. ఉపాధ్యాయులు కూడా నిత్యం అప్‌డేట్ కావాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచే బాధ్యత గురువులదేనని అన్నారు.

# ఎగువనుంచి ఆగిన వరదనీరు

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత

నిజామాబాద్,

నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టిఎంసిలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్తర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 666 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

**ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాథ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు.**

విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జీఎస్టీని తీసుకుని వచ్చారు. జీఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామిడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు.

# బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం

**ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన**

**కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృథా**

**దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు**

**పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా**

**లండన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు**

హైదరాబాద్,

బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు -టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు- ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు- రూ.లక్ష ఇస్తామన్నారు.ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు-కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ-ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ-ఎంసీల నీటి నిల్వ సామర్థం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు. రూ.7 వేల కోట్లతో -టె-ండర్లు కూడా పిలిచారు. కాళేశ్వరం కూలిపోతే మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు. దానికి ఆధారం కాళేశ్వరం, మల్లన్న సాగరే కదా. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తంకుమార్ రెడ్డి అంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా?, ఒక ప్రాజెక్టు కట్టారా?, ఒక ఎకరానికి అయినా నీళ్లు ఇచ్చారా అని ఆయనను అడిగా. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించా. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని' హరీశ్ రావు అన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ

# అవార్డు అందుకున్న డాక్టర్ రమేశ్

హైదరాబాద్,

నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ- కెమిస్ట్రీ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దోమల రమేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా.యోగితా రాణా, ఎంజీయూ వీసీ ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటు-ంబ సభ్యులు, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా.హరీశ్ కుమార్‌తో పాటు- పలువురు అభినందనలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ

**రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న టీచర్**

సూర్యాపేట

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్యాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విధ్యా బోధన తీరు,
పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు- ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

# నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

**రైతులు నిరసన తెలిపితే వేధింపులా**

**మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్,

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్థరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు- ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీ-ఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# తురకపాలెంలో పర్యటించిన వైసిపి బృందం

**వరుస మరణాలపై గ్రామస్థులతో ఆరా**

**కలుషజతనీరు కూడా ఓ కారణమని గుర్తింపు**

**తక్షణ చర్యలు తీసుకోవాలని అంబటి డిమాండ్**

గుంటూరు

రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో 3 నెలల్లో 30 మంది చనిపోయిన వారి కుటుంబాలను వైసీపీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ఒకే లక్షణాలతో ఎక్కువ మరణాలు సంభవించటంతో ఒక్కసారిగా షాక్ అయ్యాను.. జగన్ ఆదేశానుసారం వైసీపీ బృందం వెళ్ళి ఆ గ్రామంలో 15 కుటుంబాలను పరామర్శించాం.. త్రాగు నీటి సమస్యల వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తిందని మా పరిశీలనలో ప్రాథమికంగా తేలింది.. ప్రభుత్వం ఇది కరెక్టా.. కాదా అని తేల్చుకోవాలి అని అంబటి రాంబాబు సూచించారు. ఇక, సంజీవయ్య గుంట అనే ప్రాంతంలో నీరు నిల్వ కావడంతో కలుషితమైతుందని మాజీ మంత్రి రాంబాబు పేర్కొన్నారు. ఆ పాడుబడ్డ గుంట నుంచి నీళ్లను ట్యాంక్ లోకి ఎక్కించారు.. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించలేదు.. మా బృందం వెళ్తుందని తెలుసుకున్న తర్వాత స్థానిక ఎమ్మెల్యే వెళ్ళారు.. గ్రామంలో మంచినీళ్ళు దొరకటం లేదు కానీ మందు మాత్రం విచ్చలవిడిగా లభిస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని అంబటి రాంబాబు ప్రశ్నించారు. యితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే తురకపాలెంలో మరణాలు సంభవించాయని వైసీపీ నేత అంబటి అన్నారు. జనం పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు.. నీరు కలుషితం కావటం వలనే ఇన్ని మరణాలు సంభవించాయి.. అసలు కలుషిత నీటిని ట్యాంకులోకి ఎక్కించిందెవరో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మేము ఈ గ్రామాన్ని పరిశీలించేంత వరకు ప్రభుత్వం మేల్కొనలేదు.. మద్యం బెల్టు షాపులు గ్రామంలో విచ్చలవిడిగా ఉన్నాయి.. మద్యం తాగేవారు ఎక్కువగా చనిపోయారు.. కనీసం కొంతకాలమైనా ప్రభుత్వం మినరల్ వాటర్ ని అందించాలి.. శానిటేషన్ అత్యంత అధ్వాన్నంగా ఉంది.. చనిపోయిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తక్షణం ఆ గ్రామంలోని బెల్టు షాపులను వెంటనే తొలగించాలన్నారు.. ఇక మీదట తురకపాలెంలో ఒక్క ప్రాణం పోయినా సహించేది లేదని మాజీ మంత్రి రాంబాబు చెప్పుకొచ్చారు. అలాగే, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయటం దుర్మార్గం అని మాజీమంత్రి అంబాటి తెలిపారు. చంద్రబాబు తన తాబేదారులకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. తాను అవినీతి చేసినట్టు- కొన్ని మీడియాల్లో వార్తలు రాశారు.. ఆంబోతులకు ఆవులను సరఫరా చేసే బ్యాచ్ మీరు.. నా మీద విజిలెన్స్ విచారణ అంటూ నానా హడావుడి చేస్తున్నారు.. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు.. మహా అయితే అరెస్టు చేస్తారు అంతేగా?.. అరెస్టు చేసినా భయపడేది లేదు.. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో కూడా విచారణ చేస్తున్నారు.. నాపై మరో అక్రమ కేసు పెట్టటానికి ఎ÷-లాన్ చేస్తున్నారు.. కోర్టుల్లోనే తేల్చుకుంటా.. లోకేష్ బెదిరింపులకు భయపడే మనిషిని కాదు.. లోకేష్ రెడ్ బుక్ కు మా ఇంట్లో కుక్క కూడా భయపడదు అని అంబటి రాంబాబు వెల్లడించారు.

# తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధి

**అత్యవసర సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు**

**ఎయిమ్స్ వైద్యులను రప్పించాలని ఆదేశం**

అమరావతి

గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో గత రెండు నెలలుగా సంభవిస్తున్న వరుస మరణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలని, అనారోగ్య తీవ్రత ఎక్కువుగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. ఇప్పుడు అనారోగ్యంతో ఉన్న తురకపాలెం గ్రామస్థులకు 'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలు ఉన్నట్టు- వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని,72 గంటల్లో రిపోర్టులు వస్తాయని సీఎంకు తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ భీకర ప్రదర్శన

ఆసియా కప్‌లో సల్మాన్ అఘా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు సెప్టెంబర్ 12న ఓమన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత భారత్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, ఒక పాకిస్తాన్ బ్యాటర్ ప్రమాదకరమైన ఫామ్‌ను సాధించాడు. ఈ తుఫాన్ బ్యాటర్ ఇటీవల యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు.



175 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను ఓడించడమే కాకుండా, ఒకే ఓవర్‌లో 5 ఫోర్లు కొట్టడం ద్వారా ప్రదర్శనను కూడా దోచుకున్నాడు.నిజానికి ఈ బ్యాట్స్‌మన్ పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్. యూఏఈలో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, యూఏఈ మధ్య జరుగుతున్న టీ20 అంతర్జాతీయ ట్రై సిరీస్‌లో 5వ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేసిన ఫఖర్ జమాన్ 44 బంతుల్లో 77 పరుగులు చేశాడు. ఈ పాకిస్తాన్ ఓపెనర్ 175 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. గొప్ప విషయం ఏమిటంటే ఇన్నింగ్స్ చివరి వరకు, ఏ యూఏఈ బౌలర్ కూడా అతన్ని అవుట్ చేయలేకపోయాడు.ఫఖర్ జమాన్ ఒక బౌలర్‌ను వెంబడించి తన ఓవర్‌లో వరుసగా ఫోర్లు కొట్టాడు. నిజానికి, ఇది మొదటి ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ముహమ్మద్ జావద్ ఉల్లా బౌలింగ్ చేస్తున్నప్పుడు జరిగింది. ఫఖర్ జమాన్ మొదటి బంతికి రెండు పరుగులు చేశాడు. ఆ తర్వాత, అతను వరుసగా 5 బంతుల్లో 5 ఫోర్లు కొట్టాడు. ఈ విధంగా, అతను ఈ చివరి ఓవర్‌లో 22 పరుగులు చేశాడు. దీని ఆధారంగా, పాకిస్తాన్ 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసి మ్యాచ్‌ను




31 పరుగుల తేడాతో గెలుచుకుంది. ఫఖర్ జమాన్ ఈ ఫామ్‌లో ఉండటం ఆసియా కప్ పరంగా పాకిస్తాన్‌కు శుభవార్త. ఆసియా కప్‌నకు పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ షాహఫ్‌జాబ్, సలీమ్‌జాదా ఫర్హాన్, మహ్మద్ షాహఫ్జా ఫర్హాన్, సలీం సుఫియాన్ ముఖీమ్.

# ప్రపంచకప్ 2027 నుంచి ఇంగ్లండ్ ఔట్..?

ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు కష్టాల్లో పడింది. 2019లో వన్డే ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్, 2027లో జరగబోయే ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని ప్రమాదంలో చిక్కుకుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం.2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. ఆ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్, లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఆ తర్వాత కూడా వన్డే క్రికెట్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. దీని ఫలితంగా ఐసీసీ వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. 2027 ప్రపంచకప్ ఆతిథ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. వాటితో పాటు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ,




జింబాబ్వే, దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం హోదాలో స్థానం కల్పిస్తే, ఇంగ్లండ్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది. దీంతో నేరుగా ప్రపంచకప్‌కు అర్హత లభించదు.ఇంగ్లండ్ ఆటగాళ్లు టెస్టు, టీ20




ఫార్మాట్‌లకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, వన్డే క్రికెట్‌పై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఒక సంవత్సరంలో ఇంగ్లండ్ కేవలం మూడు వన్డేలు మాత్రమే గెలిచి, పేలవమైన గెలుపు/ఓటమి నిష్పత్తిని నమోదు చేసుకుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఇంగ్లండ్ 2027 ప్రపంచకప్‌లో చోటు కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సి వస్తుంది.ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు నెంబర్ వన్ జట్టుగా వెలిగిన ఇంగ్లండ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభం, అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జట్టు యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని, ఆటగాళ్లలో వన్డే క్రికెట్‌పై ఆసక్తి పెంచడం అవసరం. లేకపోతే, ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.



# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

## 27 సంవత్సరాల తర్వాత

## తొలిసారిగా గెలుపు

దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది.1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హొలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన




గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది.గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే




చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాంద్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహారాజ్ రెండు విజయాలు సాధించాడు.

# ప్రశాంతంగా సాగిన నిమజ్జనోత్సవాలు

## గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు

హైదరాబాద్,

భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన పక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు.అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గనేశ్‌ల నిమజ్జనం పూర్తయ్యింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం



వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో లంబోదరులకు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు- చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహ, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది-కై-ందన్నారు. అర్ధరాత్రి 12 గంటల్లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు- తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



# కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు

- పెట్టుబడిదారి సమాజానికి చివరిరోజులు
- మోడీ అంతటి వ్యతిరేకే ఎర్రజెండాకు దండాలు
- ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోతున్న అమెరికా
- ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్‌కు నివాళులు
- సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:







ఖమ్మం: ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటం దురదృష్టకరమన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. మనమంతా కలిసి అమెరికాను ఎదుర్కోవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రధాని పుతిన్‌తో కలిసి ఫ్రంట్ ఏర్పాటుకు సిద్ధపడటమే కమ్యూనిస్టు ఉద్యమానికి మంచిరోజులు వచ్చాయనేందుకు నిదర్శనమన్నారు. జాతీయోద్యమం గురించి రమేష్ గొప్పగా పాఠం చెప్పేవాడని, జాతీయోద్యమం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని వివరించాడని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోపిడీ చేస్తుంటే 200 ఏళ్ల పాటు భారతీయులు పోరాడారని, ఆ పోరాటాన్ని తన గొంతుతో శ్రావ్యంగా వినిపించేవాడు రమేశన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడి, ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోయే స్థితి వచ్చిందన్నారు. ఇదీ కమ్యూనిస్టులు చెప్పేమాట కాదు...ప్రపంచ పెట్టుబడిదారులు కూడా అంగీకరిస్తున్న విషయమన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరపున హృదయపూర్వక నివాళులర్పించారు.

### - నర్రా రమేశ్‌లో గొప్ప కమ్యూనిస్టు లక్షణాలు

నర్రా రమేశ్ మరణం చాలా బాధాకరమన్నాని, అతని శక్తిసామర్థ్యాలు ప్రత్యేకమైనవని తమ్మినేని తెలిపారు. మాట్లాడటం, ప్రజల్లోకెళ్లటం...సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం, స్నేహబంధాలు ఏర్పరుచుకోవటం రమేశ్‌కున్న గొప్ప లక్షణాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రమేశ్‌కున్న సామర్థ్యాలను బట్టి చూస్తే జిల్లా నాయకుల్లో ఏ ఒక్కరికన్నా తక్కువ కాదన్నారు. నిర్మాణ సామర్థ్యం, దక్షత, సైద్ధాంతిక స్పష్టత ఉన్న కామ్రేడన్నారు. ఆస్థాయి ఆలోచనలు కలిగిన వారు కూడా కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఇతర కష్టాలు, ఆరోగ్య పరిస్థితుల వల్లనో పరిమితులు పెట్టుకుంటారు. కానీ ఇవేవీ కారణాలు కాకుండానే రమేష్ తనకు తానే పరిమితి విధించుకున్నారని, ఆ సామర్థ్యాలను పార్టీకి వినియోగించకుండా దూరమయ్యారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ముఖ్యమైన రెండు లక్షణాలను గమనిస్తున్నామని, కొద్దిమంది పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాన్ని అర్థం చేసుకొని నమ్మి, తుదికంటా పార్టీకి కట్టుబడి పనిచేస్తారని, సిద్ధాంతం పట్ల విశ్వాసం కలిగి ఉంటారన్నారు. కానీ వారిలో ఎక్కువమందికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటం కష్టమనీ, అదీ వాళ్లలోపమని కాదు, వాళ్లు పెరిగిన తీరు, ప్రజలతో కలిసిపోయే టాలెంట్, ప్రజల నాడిని అర్థం చేసుకొనే స్వభావంలో పరిమితులు ఉండొచ్చుఅన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిజాన్ని అర్థం చేసుకోవటం వేరు...దానికి అతీతంగా ఇవ్వాళ ఉన్న సమాజం అవసరాలను అర్థం చేసుకొని ప్రజలతో కలిసిపోవటం వేరన్నారు. ఇవి రెండూ మిక్స్‌కానప్పుడు ప్రజానాయకులు కాలేరరని, పార్టీ నాయకులు మాత్రమే కాగలుగుతారన్నారు. ప్రజల్లో రాణింపు తెచ్చుకోవటంలో వీరిలో పరిమితులు ఉంటాయన్నారు. రెండో రకం చాలా పాపులర్‌గా ఉంటారు...ప్రజలను సూదంటిరాయిలా ఆకర్షిస్తారు...కానీ సిద్ధాంతాలు శూన్యంగా ఉంటాయన్నారు. ఇలాంటి వాళ్లు చాలా స్పీడ్‌గా పెరుగుతారు...కానీ ఎన్నాళ్లు ఉంటారో...ఎప్పుడు బయటకు పోతారో తెలియదన్నారు. ఆ రకమైన అనుభావాలు కూడా చాలా ఉన్నాయని, ఇవి రెండు లక్షణాలు కూడా ఒకే మనిషిలో ఉండటమనేది చాలా అరుదన్నారు. ఈ రెండు లక్షణాలు ఉన్న ఆదర్శకమ్యూనిస్టు కామ్రేడ్ నర్రా రమేశ్ అని వివరించారు. వ్యక్తిత్వ విషయాల్లో ఒకటి, అర లోపాలు చూపి దానిని బట్టి అంచనా వేయటమనేది కరెక్ట్ కాదన్నారు. మనిషి జీవితంలో అనేక కోణాలు ఉంటాయని, కానీ ప్రజలకు సంబంధించి ఏ ఆశయం కోసమైతే అంకితమయ్యామో దానిని పాటించటం..ముందుకు తీసుకుపోవటంలో రమేశ్ నిర్వహించిన ప్రాత అనేకముందన్నారు. 58 ఏళ్ల వయసులో సుమారు 40-45 ఏళ్లపాటు అదే ఆశయానికి కట్టుబడి ఉండటం, వేరే స్వార్థం లేకుండా ఉండటం...అనారోగ్యంలోనూ పార్టీ గురించి ఆలోచించటం నర్రా రమేశ్‌లో ఉన్న ఉత్తమ కమ్యూనిస్టు లక్షణమని తెలిపారు. కుటుంబం ఇబ్బందులపాలైనా పార్టీ ఇబ్బందుల పాలుకాకూడదు అనే ఆలోచన చేసిన వారే గొప్ప కమ్యూనిస్టన్నారు. దురదృష్టవశాత్తు ఆయన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించే ఆలోచన తను చేయలేకపోయాడన్నారు. ఆయన ఆలోచనను తీర్చిదిద్ది, లోపాలను అధిగమించే విషయంలో మేము కూడా సరైన కృషి చేయలేదేమో..! అనిపిస్తోందని తమ్మినేని ఆవేదన చెందారు. రమేశ్ నుంచి పట్టుదలను అంకితభావాన్ని మనం నేర్చుకోవాల్సి ఉందన్నారు. కష్టసమయంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో నర్రా రమేశ్ కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. పార్టీ అవసరాలు ఎక్కడున్నాయంటే అక్కడికెళ్లి పనిచేశాడని గుర్తు చేశారు. చిన్న వయస్సులోనే వామపక్ష భావాల వైపు వచ్చిన నర్రా రమేశ్ ఖమ్మం నగర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పేదల ఇండ్ల స్థలాలు, మంచినీటి సమస్యపై కౌన్సిలర్‌గా గళమెత్తారన్నారు.

### - ర్యాలీగా నర్రా రమేశ్ అంతిమయాత్ర

నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బురహాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంతాప సభలో ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు

# రిచ్‌మండ్ విల్లాలో అద్భుతం

### రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూధర

హైదరాబాద్

నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ.1.87 కోట్లు- పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32 కోట్లు- పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ- సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు-చేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

హైదరాబద్,-గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. గణేష్ ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీ రామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంగా తొక్కిసలాటలు జరగకుండా హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక, సన్నాహాలు, వ్యూహాలు మరియు ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సిసిటివిల వాడకం, అలాగే మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ వివరించారు.

# రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జనాలు

### ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనంతో పూర్తియని తొలిఘట్టం

### ఉద్యం వరకు నిమజ్జనాలు సాగుతాయన్న డిజిపి

హైదరాబాద్,


ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాన ఘట్టం ముగిసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా నిమజ్జనకార్యక్రమం జరగడంతో ప్రజలతో పాటు, పోలీసుకలు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే నిమజ్జనం ముగిసిన అనంతరం డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు. విజయవంతంగా ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం ముగిసింది. గత ఐదేండ్ల నుంచి విజయవంతంగా నిమజ్జనం సాగుతుంది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిమజ్జన పక్రియ కొనసాగుతుందన్నారు. బాలాపూర్ గణేష్ కూడా నిమజ్జనానికి బయలుదేరింది.. సాయంత్రం 4 గంటల్లోపు బాలాపూర్ గణనాథుడు నిమజ్జనం అవుతుంది. సాయంత్రం ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో నిమజ్జనాలకు వినాయకులు తీసుకొస్తున్నారు. ప్రజలు, మండపాల్లో వినాయకుడిని త్వరగా నిమజ్జనానికి తీసుకు రావాలి. పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తులు ముందుకు వెళ్ళాలని డీజీపీ సూచించారు. నిమజ్జన పక్రియ నేపథ్యంలో హైదరాబాద్ నగరమంతా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామన్నారు. 8 వేల మంది పోలీసులను ఇతర జిల్లాల నుంచి తెప్పించి భద్రతా ఏర్పాటు- చేశాం. రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లో బందోబస్తు పెట్టాం. ఎప్పటికప్పుడు నిమజ్జనాల పక్రియను డీజీపీ ఆఫీసులో, బంజారాహిల్స్ ఐసీసీసీలో మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ బైంసాలో నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో నిన్న నిమజ్జనం పూర్తయింది. రాష్ట్రంలో 1.60 లక్షలు విగ్రహాలు పెట్టారు.. 80వేలు పూర్తయ్యాయి.. 36 వేలు పెండింగ్ ఉన్నాయి.. ఇంకా నిమజ్జనాలు కొనసాగుతున్నయని డీజీపీ తెలిపారు..



అక్షరకలం
తెలుగు దినపత్రిక



# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు








అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు- ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు- టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు- తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు.



# డిసెంబర్‌లో విడుదలకు సిద్ధంగా అఖండ-2

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'అఖండ 2' విడుదలపై అభిమానుల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో విజయం సాధించిన 'అఖండ' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా, తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుందన్న ప్రకటన వచ్చినా, తర్వాత రిలీజ్ వాయిదా పడింది.తాజాగా ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొన్న బాలకృష్ణ, 'అఖండ 2' రిలీజ్‌పై స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో సినిమా థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఫ్యాన్స్ అంచనాల ప్రకారం, డిసెంబర్ 5 శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ అయ్యే అవకాశముంది. కానీ సినిమా మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇప్పటికే బాలకృష్ణ తన డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడ్‌లో సాగుతున్నాయి.





# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్

ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది.




# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్



సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి.



# ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిన కూడా భోజనంలో నాణ్యత పెరగడం లేదు

మర్రిగూడ మోడల్ పాఠశాల

జూనియర్ కళాశాల హాస్టల్ తనిఖీ

వండిన ఆహారం, రోజువారి మెనూ పరిశీలన

ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీలు

1 కోటి 25 లక్షల సొంత ఖర్చుతో కస్తూరిబా

పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు బాత్రూమ్స్

లెట్ రూమ్స్ ను పరిశీలన

ఆట స్థలం కాంపౌండ్ వాల్, మురుగునీటి ట్యాంక్ నిర్మాణాలపై పలు సూచనలు

కస్తూరిబా బాలికల పాఠశాల కాంపౌండ్ వాల్ లోపల ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని ఏఈ కి ఫోన్ లో ఆదేశించిన...

......కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు

మర్రిగూడ సెప్టెంబర్ 6 (అక్షర కలం) ప్రతినిధి :

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.. విద్యార్థినుల డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్, వంటగది, బాత్రూంలు, లెట్ రూమ్ లు పరిశీలించి నాన్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.... ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత ఉండడం లేదని అన్నారు... అనంతరం మోడల్ పాఠశాలను పరిశీలించారు తరగతిగదులు ఆటస్థలం పరిశీలించి మోడల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీ ఉంటుందని, వారందరూ వచ్చి మోడల్ పాఠశాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయని విషయాలకు సంబంధించి పరిశీలన చేసి పరిష్కరిస్తారని తెలిపారు అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు చేరుకొని 1 కోటి 25 లక్షల తన సొంత ఖర్చుతో నిర్మిస్తున్న తొమ్మిది నూతన తరగతి గదులను, 30కి పైగా బాత్రూంలు లెట్ రూమ్ లను, మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు... కస్తూరిబా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు... కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు ఆడుకోవడానికి నూతన ఆటస్థలం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.. మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆట స్థలాన్ని ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉంటే అంతవరకు విస్తరించాలని సూచించారు. గౌరవ ఎమ్మెల్యే గారి వెంట డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తోపాటు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల : అక్షర కలం ( ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో చిట్యాల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మండలాధ్యక్షులు గుండాల నరేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పై తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నామని, పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆహార పదార్థాలపై జిఎస్టిని తగ్గించడం వల్ల ఆర్థిక భారాన్ని తగ్గుతుందని, పేదలు తమ యొక్క నిత్యవసరాలను తక్కువ ధరకే దొరుకుతుందని , నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పక్షాన తీసుకున్న నిర్ణయానికి ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నీబోయన మహాలింగం యాదవ్, పల్లె వెంకన్న బోడిగే అశోక్ గంజి గోవర్ధన్ జయరాపు రామకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి కందటి చంద్రారెడ్డి దామరోజు నాగరాజు నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# నీటి గుంటలో పడి వ్యక్తి మృతి



మంగపేట, సెప్టెంబర్ 06 ( అక్షర కలం ) :

ఋనీటి గుంటలో పడి గార అంజయ్య ( 54 ) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు. వాజేడు మండలం ధర్మారం గ్రామానికి చెందిన గార అంజయ్య గణేష్ నిమజ్జనం సందర్భంగా బ్యాండ్ కొట్టడానికి బ్రాహ్మణపల్లికి శుక్రవారం వచ్చినట్లు సమాచారం. కాగా నిమజ్జనం అనంతరం అంజయ్య కనిపించకుండా పోవడంతో అంతా ( ధర్మారం ) ఇంటికి వెళ్లినట్లు అనుకున్నారు. కాగా శనివారం ఉదయం బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్ సమీపంలోని నీటిగుంటలో మృతదేహం కనిపించినట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో నీటి గుంట నుండి గార అంజయ్య మృతదేహాన్ని బయటకి తీశారు. మృతుడు అంజయ్య భహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందినట్లు భావిస్తున్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం జిల్లా స్థాయి ఎంపికలు....





నల్లగొండ,సెప్టెంబర్ 6 (అక్షర కలం) ప్రతినిధి :

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, హైదరాబాద్ సూచనల మేరకు మరియు జిల్లా కలెక్టర్ అనుమతితో, ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం జిల్లా స్థాయి ఎంపికలు 06.09.2025న నల్లగొండలోని ఇండోర్ మరియు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగాయి. (10) విభాగాల నుండి మొత్తం (135) మంది పాల్గొన్నారు పాల్గొన్నారు. వీరిలో (85) ఎంపికైన పాల్గొన్నవారిని వివిధ క్రీడా విభాగాలలో ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు 2025 సెప్టెంబర్ 9 %& 19 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతాయి. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు.

# హేమాచలుడిని దర్శించుకున్న ఐటీడీఏ పీఓ



మంగపేట, సెప్టెంబర్ 06 ( అక్షర కలం ) :

రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి నిటురునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ( పీఓ ) చిత్రా మిశ్రా శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన పీఓ చిత్రా మిశ్రాకి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, మురళీ కృష్ణ ఆచార్యులు తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి వారికి పీఓ చిత్రా మిశ్రా గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను వివరించి, స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించి ఆశీర్వచనం చేశారు.

# చందాయిపేటలో ఘనంగా గురుపూజోత్సవం...



– ముఖ్య అతిథిగా పాల్గొన్న తాజామాజీ సర్పంచ్..

– బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్...

మెదక్, సెప్టెంబర్ 06( అక్షర కలం) ప్రతినిధి:

మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కి సన్మానం శుక్రవారం చందాయిపేట లో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక తాజామాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన... బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ , తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము. శుక్రవారం చందాయిపేట పీఎం శ్రీ లో 20 మంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందని ఇంకా భవిష్యత్తులో మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు శంకర్. ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీ కిషన్,విట్టల్ రెడ్డి. నర్సింలు. అజిత. సిద్దరాములు.శంకర్. వీణ. సలీం. రాములు. గిరిధర్. దామోదర్. సౌజన్య. యాదగిరి. శ్రీనివాస్. బంగారయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి (ఎ.టు.హెచ్)అకాడమీ అండర్15 చెస్ టోర్నీ విజేతలు సుజయ్,- రిహన్సిక



హైదరాబాద్: సెప్టెంబర్ 6,

( అక్షర కలం) హైదరాబాదులోని కూకట్‌పల్లిలోని (ఎ.టు.హెచ్) చెస్ అకాడమీలో జరిగిన చిల్డ్రన్ అండర్ 15 చెస్ టోర్నమెంట్‌లో హిందూ పబ్లిక్ స్కూల్ (అండర్ 15 బాలురు) సుజయ్ బొబ్బిలి, మరియు జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ (అండర్15 అమ్మాయి) రిహన్సిక విజేతలుగా నిలిచినట్లు చీఫ్ ఆర్బిటర్ ఎస్.సుబ్బరాజు తెలిపారు. ఐదవ మరియు చివరి రౌండ్‌లో సుజయ్ ఆర్విక్‌ను ఓడించి అనేక రౌండ్ నుండి 5 పాయింట్లు ఖచ్చితమైన స్కోర్‌తో టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. గౌతమ్ గ్రిఫిన్ మరియు ఎ పార్థు నాగ సాయి ఒక్కొక్కరు 4 పాయింట్లు సాధించారు మరియు టై బ్రేక్ ఆర్డర్ కారణంగా గౌతం రన్నరప్ బహుమతిని పొందారు మరియు పార్థు 3వ బహుమతిని పొందారు. బాలికల ప్రత్యేక బహుమతుల్లో రిహన్సిక విజేతగా నిలవగా, షేక్ షాజ్వా రన్నరప్‌గా నిలిచారు. వారికి ట్రోఫీలు, చెస్ పుస్తకాలు పంపిణీ చేశారు.

బహుమతి విజేతలు:

బాలురు : 1.సుజయ్ బొబ్బిలి(హిందూ పబ్లిక్ స్కూల్) 2.దారా గౌతమ్ గ్రిఫిన్ 3.అల్ల పార్థు నాగ సాయి 4.అర్విక్ ఆదిత్య నూతికి 5.తేజోవృష్ గంగరాజు 6.కె కార్తీక్ రెడ్డి 7.జై గణేష్ 8.అమరదీప్ వైశ్యరాజు 9.అర్జున్. బాలికలు: 1.రిహన్సిక తాడేపల్లి 2.షేక్ షాజ్వా 3.షీష్టి తెడేపల్లి 4.రియాన్షి ధన్వి నూతికి.



# కాంతారా-2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు– యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు–లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటు–లతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

---------------

# చర్ల నియోజకవర్గంలోపొందెం వీరయ్య సుడిగాలి పర్యటన





**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

చర్ల మండలంలో గౌరవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చర్ల విజయాకాలనీ, ముత్యాలమ్మ గుడి సెంటర్, కొయ్యూరు వినాయక నిమర్జనంశోభాయాత్రలను ప్రారంభించి, మండపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకుని, పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగేందుకు పలు సూచనలు చేశారు. చైర్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలతో పాటు నిలిచి, వారి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో చర్ల మండలం అభివృద్ధి దిశగా పార్టీ తగిన చర్యలు చేపడతుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో చర్ల మండలం అధ్యక్షులు ఆవుల విజయ్ భాస్కర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్,ఇర్ప శ్రీను, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవి, బసవయ్య, ఇందల బుచ్చిబాబు, మెడిచర్ల కుమార్, ఆవుల పుల్లారావు, శ్రీను, పెద్దిరాజు డైరెక్ట్, వరప్రసాద్, కాకర్ల కుమార్, సత్తిబాబు, సోడి చలపతి, గుడపాటి రంజిత్, మేడబత్తిని మనోహర్, బుల్లిబాబు, వాసు, తిరుపతి రావు ఏడెల్లి, పూజారి రమణయ్య, మునిగేల వెంకన్న, గుమ్మలా సాగర్, శివ, భాస్కర్, రాజా తదితర నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని కి సన్మానం

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారిని రమాదేవికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని అని అన్నారు. అలాగే ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషి,జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికులు ఉపాధ్యాయులు అని అన్నారు. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు,మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు ఉపాధ్యాయులు అని అన్నారు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత ప్రతి మనిషి జీవితం లో గొప్ప స్థానం గురువులకు ఉంటుందని అన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ ఆచార్య దేవోభవ అన్నారు. ఈ కార్యక్రమంలో లో ట్రస్ట్ నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, బి సాయి కుమార్, బాబాజీ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,సెప్టెంబర్,6 (అక్షర కలం) ప్రతినిధి:**

శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల కౌన్సెలింగ్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని,అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గంలో ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగ్ లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు భాద్యతగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.




# తొలి పూజలు అందుకునేది విఘ్నేశ్వరుడు

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**





హిందువులు ఏ శుభకార్యం తలపెట్టిన మొట్టమొదటిగా పూజించేది విఘ్నేశ్వరునని తొలి పూజలు అందుకొనే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు ఐటిడీఏ కార్యాలయంలోని ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయంలో వరసిద్ధి వినాయక గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు వరసిద్ధి వినాయక గణపతి భక్తమండలి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భక్తులందరికీ భోజనాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ భక్తి భావంతో కలిసిమెలిసి ఉండే విధంగా కుల మతాలకు తావు లేకుండా ఉండడం కోసమే ఈ పండుగలు జరుపుకుంటామని,తొమ్మిది రోజులపాటు విశేష పూజలు నిర్వహించి ప్రతిరోజు చిన్నపిల్లలతో మొదలుకొని పెద్దల వరకు ఉత్సాహంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఐటీడీఏ నివాస గృహ సముదాయం చాలా సందడితో కనువిందు చేయించిన మహిళలకు మరియు చిన్నారులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది అందరూ ఐకమత్యంతో ఉండడం వలన ఇటువంటి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని,మహిళ ఉద్యోగులను మాత్రం తప్పనిసరిగా అభినందించాల్సి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో అశోక్ కుమార్, డిఇ ట్రైబల్ హరీష్, టి ఎ శ్రీనివాస్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ డిటి లక్ష్మీనారాయణ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకులు వెంకటస్వామి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్ మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని, ఒక టీచర్ కి, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. స్వాగత నృత్యం అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కరోనా కారణంగా టీచర్ల యొక్క ప్రాముఖ్యత మనందరికీ మరోసారి తెలిసిందని, కోవిడ్ సమయంలో పాఠశాలలను మూసి వేసి కంప్యూటర్ ద్వారా బోధన చేశామని, దాని ఫలితంగా పిల్లల విద్యా ప్రమాణాలు సగానికి పైగా పడిపోయాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలలో పడిపోయిన ప్రమాణాలు పెంచేందుకు అనేక కార్యక్రమాలను విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్నామని అన్నారు. టీచర్ లేకుండా కేవలం ఆన్ లైన్ వీడియో ద్వారా మనం పిల్లలకు మంచి విద్య అందించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ అన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం, అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదులో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఖమ్మం జిల్లా విద్యాశాఖ మరిన్ని మెరుగైన మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. తన చిన్నతనంలో ఇంగ్లీష్ టీచర్ చూపించిన చొరవ కారణంగా, తాను నేడు కలెక్టర్ స్థాయికి ఎదిగానని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి దేశ రాష్ట్రపతి స్థాయికి సర్వేపల్లి రాధాకృష్ణ ఎదిగారని అన్నారు. రాష్ట్రపతి హోదా నిర్వహించిన తర్వాత గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని భావించి మహనీయులు అబ్దుల్ కలాం టీచర్ గా పని చేశారని అన్నారు. గత దశాబ్ద కాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకుండా చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగ్గా రాణించేలా కృషి చేశారని ఆయన అన్నారు. నేడు 200 మందికి పైగా ఉపాధ్యాయులకు అవార్డు అందించడం సంతోషంగా ఉందని, ఈ అవార్డు ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు. లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణం తరగతి గదిలోనే ఉంటుందని అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్సీ, మంత్రి, రాష్ట్రపతి పిల్లలైనా ఉపాధ్యాయుల వద్ద విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాగా ప్రభావితం చేసిన ఒక ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించే ఉపాధ్యాయుల ఫలితంగా ప్రపంచంలో గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్లను ఘనంగా సన్మానించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దీక్ష రైనా, మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వాటిని గుర్తించి తక్షణమే పనులు మొదలుపెట్టాలి....

**వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్ చేయాలి ఆగిపోయిన రోడ్ల ను తిరిగి ప్రారంభించాలి.**

**నియోజకవర్గం లోని ప్రతి రోడ్డు మోటరబుల్ కండీషన్ ఉండాలి.**

**1000 కోట్ల వ్యయంతో నియోజకవర్గం లో నిర్మాణ దశలో, మంజూరి దశలో ఆర్ అండ్ బి రోడ్లు.**

**500 కోట్ల వ్యయంతో నిర్మాణ దశ లో,మంజూరు దశలో**

**పంచాయతీ రాజ్ రోడ్లు.**

**1500 కోట్లతో వివిధ దశల్లో నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధి పనులు, మరో 1500 కోట్లతో రోడ్ నెట్ వర్క్ పనులు పూర్తయ్యేలా**



**భవిషత్తు ప్రణాళికలు...**

**...... ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు**

**మునుగోడు, సెప్టెంబర్ 6 (అక్షర కలం) ప్రతినిధి :**

నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన రోడ్లని వెంటనే రిపేరు చేయాలని, గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారిన రోడ్లను గుర్తించి త్వరితగతిన వాటిని పూడ్చివేయాలని, వర్షాల వల్ల ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో యాదాద్రి నల్గొండ జిల్లాల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు... రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఇప్పటికే 700 కోట్ల రూపాయలతో 221 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 343 కోట్ల వ్యయంతో 120 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు దశలో ఉన్నాయని, మరొక 170 కోట్ల వ్యయంతో 4 రోడ్లను %నాలుగు% రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని తెలిపారు... పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఇప్పటికే 254 కోట్ల వ్యయంతో 75 రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మరొక 262 కోట్ల వ్యయంతో 58 రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ కలుపుకొని 1500 కోట్ల రూపాయలతో వివిధ దశల్లో రోడ్ల అభివృద్ధి కి పనులు జరుగుతున్నాయన్నారు.. రాబోయే కాలంలో మరో 1500 కోట్ల రూపాయలు రోడ్లకు నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వీటితో మునుగోడు నియోజకవర్గంలోని రోడ్డు నెట్వర్క్ రూపురేఖలన్నీ మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి నల్గొండ జిల్లాల అధికారులు, ఏడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు....



# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

ముస్తఫానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆర్యోగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర



ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కె. రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పాలన అధికారులు విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, సెప్టెంబర్,6 (అక్షర కలం) ప్రతినిధి:**

గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల కౌన్సిలింగ్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని,అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా వేరే నియోజకవర్గంలో ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఇచ్చినకాల మేరకు పోస్టింగ్ లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.



నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు భాద్యతగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, హాజరయ్యారు.

# గడ్డిపర్తి శ్రీనుది హత్యనా.. ఆత్మహత్య నా..?

- మాజీ మున్సిపల్ చైర్మన్ డీ.వి. కారణమని కుటుంబీకుల ఆందోళన
- రూ.2కోట్లు పైగా మాజీ మున్సిపల్ చైర్మన్ తీసుకున్నాడని మృతుని కుటుంబీకులు
- పరారీలో మాజీ మున్సిపల్ చైర్మన్ డీ.వి.
- ఇంటిముందు మృతదేహంతో ఆందోళన







**అక్షర కలం/ ఇల్లందు:**

– ఇల్లందు: నేటి సమాజంలో బంధాలు అనుబంధాలు ఆర్థిక సంబంధాలు అనే వలలో చిక్కుకొని ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. రక్త సంబంధం, దగ్గరి సంబంధం లేకుండా డబ్బులు అనే ఉచ్చులో నలిగిపోతున్న జీవితాలు కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. మావాడే కదా సాయం చేద్దాం... పరిస్థితులు చక్కబడగానే మనకు అండగా.. ఉంటాడు అనుకుంటే పొరపాటే అన్న చందంగా మారింది. కారేపల్లి మండలంలోని మొట్లగూడెంకు చెందిన గడ్డిపర్తి శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన దుర్ఘటన ఇందుకు సంబంధించిన విషయంలా ఉందనే చెప్పొచ్చు. మృతుని అక్క అన్న రోశమ్మ(లక్ష్మి) గడ్డిపర్తి వెంకన్న ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి తనతోపాటు మన వారూ ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో మాజీ మున్సిపల్ చైర్మన్ ధమ్మాలపాటి వెంకటేశ్వర్లు(డీ.వి.)కి ఆర్థికంగా అండగా నిలిచి ఎక్కడో మారు మూల ప్రాంతంలో ఉన్న డీ.వి.ని తీసుకొచ్చి విద్యాసంస్థలు నెలకొల్పుటకు సహాయం అందించిన గడ్డిపర్తి శ్రీను ను వెన్నుపోటు పొడిచి అతని చావుకు కారణమైనట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. విద్యాసంస్థలు నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెంది రాజకీయ ఆరంగేట్రం చేసిన డీ.వి.అంచలంచలుగా ఎదిగి దాదాపుగా రూ.2కోట్లు ఆర్థికంగా అండగా నిలిచిన ఆదర్శంగా నిలిచిన శ్రీను ఆత్మహత్యకు కారణం కావడం మృతుని కుటుంబీకులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతుని కుటుంబీకులు, బంధువులు మృతదేహాన్ని తీసుకొని డీ.వి. ఇంటికి వచ్చి దాడి చేసి అద్దాలను ధ్వంసం చేసి, ఇంటి ముందు మృతదేహంతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న డీ ఎస్ పి చంద్రభాను, సీ ఐ. టి.సురేష్ నేతృత్వంలో బందోబస్తు తో పోస్టుమార్టంకు ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు. నమ్మిన డీ.వి.వెన్నుపోటు పొడిచి ఇబ్బందులు పెట్టిన నేపథ్యంలో మానసిక క్షోభకు గురైన గడ్డిపర్తి శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఈ విషయంలో గత ఏదాది నుంచి పంచాయితీలు జరుగుతున్నాయని, డీ.వి.తమ్ముడు సైతం మృతుడిని ఇల్లందు వస్తే కాళ్లు విరగొడతానని బెదిరించి నట్లు మృతిని బంధువులు ఆరోపిస్తున్నారు. బంధువులు అయినప్పటికీ నమ్మించి మోసం చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ డీ.వి. ని కఠినంగా శిక్షించాలని బంధువులు కోరారు. అంతేకాకుండా మృతుడు తన వాహనంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పలు అనుమానాలకు తావిస్తోందని బంధువులు ఆరోపిస్తున్నారు.

# తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు









**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్.ఓ.బి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆర్ఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంకు, ఖచ్చితమైన ప్రణాళికతోపటిష్ట మైన పోలీస్ బందోబస్తు..





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా %అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం, బందోబస్తులో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ .. నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా భక్తులు/సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్, మత్స్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిమజ్జనాల సమయంలో మద్యం సేవించడం, సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్వచ్ఛ భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఏసీపీ సంబారాజు, సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## గడపర్తి శ్రీను పార్థివదేహానికి ఎమ్మెల్యే కోరం నివాళి....

కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ.....



ఇల్లందు: అక్షర కలం

ఇల్లందు మండలం రాగబోయిన గూడెం గ్రామపంచాయతీ మొట్లగూడెం గ్రామానికి చెందిన గడిపర్తి శ్రీను నిన్న అకాల మరణించడంతో ఈరోజు వారి పార్థివ దేహాని ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి నందు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటారని హామీ ఇచ్చిన లిఇల్లందు నియోజక వర్గం గౌరవ శాసనసభ్యులు గౌరవం కనకయ్య వారి వెంట ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రాము టౌన్ అధ్యక్షులు దొడ్డ డేనియల్ టౌన్ ప్రధాన కార్యదర్శి జాఫర్ నాయకులు జిల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులకు సన్మానం.




నల్లగొండ, సెప్టెంబర్,6 (అక్షర కలం) ప్రతినిధి :

కేసీ గుప్త జయంతి వాసవి వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు శనివారం రోజు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్గొండ ఆధ్వర్యంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ క్లబ్ అధ్యక్షులు గజవెల్లి ప్రసన్న, సత్తయ్య నివాసంలో శనివారం గజవెల్లి కరుణ ,జన్మదిన ము సందర్భంగా ఆమె సహకారంతో జర్నలిస్టులను ఘనంగా సహకరించి బహుమతిని అందజేశారు. సాక్షి ఫోటో జర్నలిస్టు కంది బజరంగ్ ప్రసాద్ ,జర్నలిస్టులు కోటగిరి రామకృష్ణ , సోమచంద్రశేఖర్ , రవి, మధు, దండంపల్లి రవి లను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధికారులు డిపిఓ గోపికృష్ణ, రీజియన్ చైర్మన్ రీజియన్ 3 కొమినిశెట్టి రమాదేవి జోన్ చైర్మన్ గజవెల్లి సత్తయ్య జోన్ 2 రీజియన్ 3 కొమ్మిరిశెట్టి రమాదేవి జోన్ చైర్మన్ గజవెల్లి సత్తయ్య జోన్ 2 రీజియన్ 3 డిస్టిక్ వి 104ఏ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ నల్గొండ అధ్యక్షులుగజవెల్లి ప్రసన్న, కార్యదర్శి వనమా పద్మ కోశాధికారి ఉప్పల నాగలక్ష్మి పూర్వాధ్యక్షులు వనమా లక్ష్మయ్య మురారి షే ట్టి కృష్ణయ్య, కలకొండ పెంటయ్య , సింగిరి కొండ గోవర్ధన్, వనమా మనోహర్ క్లబ్ సభ్యులు, సోమచంద్రశేఖర్ , ఇడుకులా నరసింహ, బండారు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయాం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూరు, సెప్టెంబర్ 6, (అక్షర కలం) ప్రతినిధి :



శనివారం ఆమె చండూరు తహసీల్దార్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న కుటుంబ పెద్ద ఒకవేళ ఏదైనా కారణం చేత మరణించి ఉంటే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అతిపెద్ద కుటుంబం అర్హులని, ఈ పథకం కింద అవసరమైన ధ్రువపత్రాలు జతచేస్తూ దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో వారి కుటుంబ సభ్యుల అకౌంట్లో 20 వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ చండూరు మున్సిపాలిటీలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను



పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో దరఖాస్తులను స్వీకరణ వేగవంతం చేయాలని,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై మున్సిపల్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువమంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పరిశీలించారు. చందురు డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి కేజీబీవీ పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్, వాష్ ఏరియాను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మల్లేష్, ఎంపీడీవో యాదగిరి ,తదితరులు ఉన్నారు.



# మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

- నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా
- బిజెపి-బీఆర్ఎస్ నాయకులవి దిగజారుడు రాజకీయాలు
- గన్ మెన్ల కోసం వారి తాపత్రయం
- చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- తప్పుడు ఆరోపణలు, విమర్శనలు చేస్తే చూస్తూ ఊరుకోం
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



నల్లగొండ: సెప్టెంబర్, 6 ( అక్షర కలం) ప్రతినిధి:

నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక బిజెపి-బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని 1 నెంబర్ వినాయక విగ్రహం వద్ద గణేష్ నిమజ్జనం రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారిద్దరి దిగజారుడు రాజకీయాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్సవ కమిటీ ఆహ్వానంతో నిమజ్జనం రోజు ఒకటో నెంబర్ విగ్రహం వద్దకు రావడం జరిగిందని అన్నారు. మంత్రి మాట్లాడుతుండగా తనను పైకి పిలవలేదని అక్కసుతో బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఘర్షణ వాతావరణం సృష్టించాడని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ. 150 కోట్లతో లతీఫ్ షాప్ గుట్ట, బ్రహ్మంగారి ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టిందని చెప్పాడు తప్ప కాంగ్రెస్ చేస్తుందని చెప్పి రాజకీయాలు చేయలేదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడికి కనీస రాజకీయ అవగాహన లేదని ధ్వజమెత్తారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతుంటే బిజెపి జిల్లా అధ్యక్షుడు ఇది జీర్ణించుకోలేక పోయాడని అన్నారు. ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని అక్కడి నుంచి తరలించారని అన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కూడా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించాడని విమర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ ఎమ్మెల్యే గన్మెన్ల కోసం పాకులాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో దాడులు చేయించుకుని గన్ మెన్ లు పెట్టుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. గన్ మెన్ల కోసం ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్న వీరిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. మేము దేవుని దగ్గర ఎన్నడూ రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత 25 సంవత్సరాలుగా అభివృద్దే ధ్యేయంగా, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నాడని అన్నారు. వ్యక్తిగతంగా, పరోక్షంగా 10 వేల మందికి సహాయం అందించాడని అన్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నోటి దురుసు వలన గత ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్లతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని గెలిపించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమి, ఎంపీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రెండు మూడు పార్టీలు మారిన వ్యక్తి కూడా యూరియాపై చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, స్థాయిని మించి మంత్రిపై విమర్శనాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజక వర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నాడని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డా అని స్పష్టం చేశారు మాజీ ఎమ్మెల్యేను ప్రజలు గత ఎన్నికలలోనే చీకొట్టారని, అతనిని ఎప్పుడో మరిచిపోయారని అన్నారు. చిల్లర రాజకీయాల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మేము సహనం కోల్పోతే గణేష్ నిమజ్జనం రోజే వారిద్దరికీ గన్ మెన్లు వచ్చేవారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన సాగుతుందని పేర్కొన్నారు. అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుంటారని విమర్శించారు. ఎక్కడ లేని విధంగా నల్లగొండలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు ఉందని ధ్వజమెత్తారు గణేష్ నిమజ్జనం రోజు నల్లగొండలో జరిగిన సంఘటనే నిదర్శనం అని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కమిటీ సభ్యుడు కుసుకుంట్ల రాజిరెడ్డి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా అశోక్ సుందర్, నాయకులు బొజ్జ శంకర్, సురిగి వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, ఇటికాల శ్రీనివాస్, పిల్లి యాదగిరి యాదవ్, పెండెం పాండు,ఎగ్గడి సుజాత, బొబ్బలి స్వరూప రెడ్డి, పిల్లి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలి

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్

నల్లగొండ, సెప్టెంబర్,6 (అక్షర కలం) ప్రతినిధి:

శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను వారి శ్రీమతి గజాల అంజుమ్ అక్తర్ తో కలిసి సందర్శించారు. చైల్డ్ కేర్ సెంటర్



లోని చిన్నారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ జీవితం ఘర్షణలతో కూడుకొని ఉన్నదని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని, ముఖ్యంగా పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. చదువుకునెందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు, సౌకర్యాలను కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, భారత రాజ్యాంగం చదువుకునే హక్కును కల్పించిందని అన్నారు. గొప్పవారు కావాలనే పట్టుదల,సంకల్పం తో చదువుకోవాలని, ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని ,అప్పుడే సమాజంలో గౌరవంగా బ్రతకగలుగుతామని తెలిపారు. దాతల సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను నడిపిస్తున్న నిర్వాహక అధ్యక్షులు నాగసేనారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం, 43 మంది అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ సెంటర్ లోని పని చేస్తున్న వారిని ఆయన సన్మానించారు. చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగసేనారెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రారంభించిన చారుమతి చైల్డ్ కేర్ సెంట్రల్ ద్వారా








ఇప్పటివరకు 500 మందికి చదువులు నేర్పించి వారిని పెద్దవారిని చేయడం జరిగిందని, అందులో చాలా మంది ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంతమంది వివిధ ప్రొఫెషన్లలో స్థిరపడ్డారని తెలిపారు. దాతలు,స్నేహితులు, ఇతరుల సహాయంతో ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, ఎల్ఐసి పాలసీదారుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్ట వెంకటరెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు వెంకన్న,డిపిసి సభ్యులు గణేష్ ,సిడిపిఓ నిర్మల, మేనేజర్ శ్రీలత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.....

**హైదరాబాద్, బ్యూరో. సెప్టెంబర్ 6:**

తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో, విద్యుత్ పంపిణీ సంస్థలు టీజీ ఎన్ పీ డి సీఎల్ , టీ జి ఎస్ పి డి సి ఎల్,లో పనిచేస్తున్న సుమారు 2500 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు సభ్యులుగా ఉన్న టీఎస్ ఈఏఈఏ (తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజినీర్స్ అసోసియేషన్) ఎన్నికలు ఈ నెల 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 34 బ్రాంచిలలో ఘనంగా జరిగాయి. 87.2 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. కే టి పి ఎస్ పాల్వంచ ప్రధాన కేంద్రంగా, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ బి. రవికుమార్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా టి ఎస్ ఈ ఏ ఈ ఏ లో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నాయకులను ఎన్నుకోవడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ రోజు వెలువడిన ఫలితాల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా జి. పవన్ కుమార్ ( ఏఈ / డి జి. ట్రాన్స్కో ), రాష్ట్ర కార్యదర్శిగా టి. మహేష్ ( ఏ ఈ / కే టి పి ఎస్ ) వర్గం అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించింది.


# నేడు చంద్రగ్రహణం

**చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం మూసివేత**

**సూర్యాపేట, సెప్టెంబర్, 6 (అక్షర కలం )ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం సాయంత్రం మూసివేయునట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు కార్యనిర్వాహణాధికారి ఏరువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి 9-56 నిమిషముల నుండి అర్ధరాత్రి 1- 26 నిమిషముల వరకు సంపూర్ణ రాహుగ్రస్త చంద్ర గ్రహణం ఉన్నందువలన ఆదివారం మధ్యాహ్నం ఆలయం మూసివేసి తిరిగి సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు ఆలయమును తెరిచి సంప్రోక్షణా కార్యక్రమములు, తిరుమంజన స్నపనములు నిర్వహించి తదనంతరం ఉదయం 9 గంటల తరువాత భక్తులకు దర్శనములు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించే అన్ని ఆర్జిత సేవలు, వాహన పూజలు రద్దు చేసినట్టు వారు తెలిపారు.

# ఉపాధ్యాయ దినోత్సవం



**నాంపల్లి / అక్షర కలం :**

ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ వారు అందిస్తున్న అరుదైన సేవలు పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను వారి ఇంటికి వెళ్లి, విద్యార్థుల తల్లిదండ్రులకు,విద్యార్థులకు ప్రతిరోజు పాఠశాలకు హాజరవ్వాల్సిన ఆవశ్యకతను గురించి అవగాహన కల్పించి, ప్రతిరోజు పాఠశాలకు విద్యార్థులు హాజరు కాకపోవడం వల్ల వారి చదువులకు జరిగే నష్టాలను వివరించి,వారు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు కృషి చేయడం, హాజరుకాని విద్యార్థులను తన సొంత బైక్ పై తీసుకొని రావడం , పాఠ్యాంశ బోధనలో, అభ్యసన ప్రక్రియలలో వినూత్న పద్ధతులు అవలంబించడం, ఉత్తమ బోధనోపకరణాలు రూపొందించడం, ప్రతిభ గల పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఉన్నత విద్యకు ప్రోత్సహించడం, పెళ్లిరోజు,పుట్టినరోజు వంటి వేడుకలలో మొక్కలను బహుమతిగా అందజేసి చెట్ల పెంపక ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ,చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం,ప్లాస్టిక్ పదార్థాలు వాడటం వల్ల జరిగే నష్టాలను గురించి అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం,ప్రతిభ గల పేద %వీదీదీూ% విద్యార్థులకు హాస్టల్ ఫీజు, కాలేజీ ఫీజు సహాయంగా అందజేయడం, విద్యార్థులకు గురుకుల, నవోదయ ప్రవేశపరీక్షల శిక్షణ ఇచ్చి ఎక్కువ మంది విద్యార్థులు గురుకుల, నవోదయ పాఠశాలలకు ఎంపిక అయ్యేటట్లు కృషి చేయడం, పాఠశాలలకు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో మౌళిక వసతులు కల్పించడం, విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామాగ్రి,డెస్క్ బెంచ్ లు, ప్రింటర్లు,ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం, విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు, టై, బెల్ట్ అందజేయడం, దూర ప్రాంత పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు సేవ స్ఫూర్తి ఫౌండేషన్, సత్యం చారిటబుల్ ట్రస్ట్, సామాజిక కార్యకర్త స్వామి వరద సహకారంతో అందజేయడం, ఎటువంటి ఆదరణ లేనటువంటి వృద్ధులకు ఆహారము, మౌళిక వసతులు కల్పించడం, దివ్యాంగులకు స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు శ్రీవియాల్, ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ స్థాపకులు మంద నాగమోహన్, బ్రింగ్ ద స్మైల్ ఫౌండేషన్ సహకారంతో ఉపాధి అవకాశాలు కల్పించడం , %ఋశ్రీస్త్రశీఅఋ.శీతీస్త్ర% సంస్థ సహకారంతో నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేయడం వంటి సేవలను నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారులు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సినిమాటోగ్రఫీ,రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేయడం జరిగింది.

# అనంత పద్మనాభ స్వామి వ్రత పూజలు....

**నల్లగొండ, అక్షర కలం / ప్రతినిధి :**

నల్లగొండ పట్టణం లోని అనంత చతుర్దశి సందర్భంగా శనివారం స్థానిక శ్రీనగర్ కాలనీలో అనంత పద్మనాభస్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. 16 రకాల వంటలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వాయినాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి, వెంకటేశ్వర్లు, రాధిక, రమా, నిర్మల, సంధ్య, కవిత, పుష్ప, ప్రీతి, మహేశ్వరి,వెన్నెల, మమత,ఝాన్సీ, భవాని, సురేష్,సరిత తదితరులు పాల్గొన్నారు



# పూర్తి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలి

## పంట పొలాల ధ్వంసం ఆపాలి



**నల్లగొండ,సెప్టెంబర్, 6 (అక్షర కలం) ప్రతినిధి :**

565 జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని 565 జాతీయ రహదారి బైపాస్ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సయ్యద్ హాశం, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ఉట్కూరు వెంకట్రెడ్డి లు డిమాండ్ చేశారు శనివారం 565 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గిరికబాయి గూడెం బైపాస్ లో ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించి నిరసన వ్యక్తం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పానగల్ నుండి సాగర్ రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం 14 కిలోమీటర్లు నిర్ణయించి సుమారు 1170 మంది బాధితులను గుర్తించడం జరిగిందని అన్నారు ఇంకా 35% బాధితులకు నోటీసులు కానీ నష్టపరిహారం కానీ అందలేదని అన్నారు నోటీసు నష్టపరిహారం ఇవ్వకుండా శుక్రవారం కాంట్రాక్టర్లు ఊట్కూరు వెంకట్ రెడ్డి సర్వే నెంబరు లో వరి కోతకు ఎదిగిన వరి పొలాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు ఎక్కడ పనులు పూర్తికాకముందే పంట పొలాలు ధ్వంసం ఉన్న పొలాలకు కొంత సమయం ఇచ్చి పనులు చేయాలని కోరారు.

### సిపిఎం మద్దతు

565 జాతీయ రహదారి బైపాస్ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహార ఇవ్వకుండా పనులు ప్రారంభించడం సరికాదని నష్టపరిహారం ఇవ్వాలని రైతాంగం చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. నల్గొండ పట్టణంలో ఎకరం రెండు కోట్లు ధర ఉండగా 10 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తామని రైతులను నష్టపరుస్తూ చేస్తున్న ప్రభుత్వ విధానాలు మానుకోవాలని రైతాంగానికి బహిరంగ మార్కెట్ కు రెండంతల ధర పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ అశోక్ రెడ్డికి భూ నిర్వాసితుల పోరాట కమిటీ తరఫున వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఉట్కూరు వెంకట్ రెడ్డి, మహేష్, రఘురామరాజు, మల్లారెడ్డి, దుబ్బాక నాగేష్, దుబ్బాక మల్లేష్, దొండ వెంకన్న, మర్రి ముత్తయ్య, బుర్ర శంకరయ్య, బుర్ర లింగయ్య, మందడి పద్మమ్మ, నిదానంపల్లి కృష్ణయ్య, మందడి వెంకట్ రెడ్డి, బీపంగి కిరణ్ కుమార్, ఏం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

## ఐ.ఎఫ్.టి.యు పోస్టర్ ఆవిష్కరణ



**అక్షరకలం/ ప్రతినిధి:**

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి, ఎన్టీపీసీ, ఎఫ్సీఐ, ఈసీఐఎల్, బీడీఎల్, డిహెచ్ఈఎల్, గ్రామపంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్స్, విద్యాసంస్థలు తదితర శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల తో పాటు స్కీం వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్, సహాయ కార్యదర్శి గంట నాగయ్య లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ వద్ద ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, శ్రమకు తగ్గ ఫలితం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ మరియు స్కీం వర్కర్స్ వెట్టి చాకిరి చేస్తున్నారని, వారికి శ్రమకు తగిన వేతనం అందడం లేదని, సామాజిక భద్రత ఊసే లేదని తెలిపారు. వీరి జీవన ప్రమాణాలకు తగినట్టుగా ఆదాయం లేకపోవడంతో అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు కాకా వికలం చేస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 36 శాఖల్లో 40 వేల మంది కాంట్రాక్టు కార్మికులు, 90 వేల మంది ఔట్సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంతో పాటు, రెండో పి ఆర్ సి వెంటనే ప్రకటించి కనీస వేతనాలను సవరించి అమలు చేయాలని, ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ, అంగన్వాడి, సంక్షేమ, మోడల్ హాస్టల్ కార్మికులతో పాటు స్టేట్ అండ్ సెంట్రల్ సర్వీసులో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 25 లక్షల మంది రాష్ట్రంలో పనిచేస్తున్నారని తెలిపారు. మరోవైపు అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లేదని, పని స్థలాల్లో రక్షణ కరువైందని దుయ్యబట్టారు. వారికి సంక్షేమ బోర్డు ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పింఛన్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 10 గంటల పెంపును విరమించుకుని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మోటార్ ఆటో రంగ కార్మికులకు 15 ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని, నిర్మాణరంగ కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 7న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, పట్టణ నాయకులు తాలూకా ఎంకన్న, బుట్టి సైదులు, వలికి శంకర్, కట్ట గోవర్ధన్, గోలి మల్లయ్య, చింత శ్రీను, పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శి బీవీ చారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ,సెప్టెంబర్,6 (అక్షర కలం) ప్రతినిధి :**

శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు ,పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఇచ్ఛికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955